**పత్రికాప్రకటన** **కాకినాడ,జూన్ 9, 2020.**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా సామాన్య ప్రజానికానికి కావలసిన సేవలు పొందే సౌలభ్యం కలిగిందని కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

మంగళవారం కాకినాడ నగర పాలక సంస్థ పరిధిలోని 40వవార్డు సచివాలయంలో క్రొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పింఛన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దిన్కర్ పుండ్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ కాకినాడ పురపాలక సంఘం పరిధిలో 1432 పింఛన్లు క్రొత్తగా మంజూరయ్యాయన్నారు. వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ బియ్యం, పింఛను , ఆరోగ్య శ్రీ, ఇళ్ళ పట్టాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సదరు దరఖాస్తులను గ్రామ సచివాలయ సిబ్బంది పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మంజూరు చేసే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు.

కాకినాడ నగరంలో కరోన కేసులు ఉన్నందున సాధ్యమైనంత వరకు తమ పనులకోసం బయటికి వచ్చే వారు పనులు ముగించుకుని ఇళ్ళకు వెళ్ళాలని, ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని, సామాజిక దూరాన్ని పాటించాలని, చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని శాసన సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, తదితర్లు పాల్గొన్నారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ,జూన్ 9, 2020.**

జిల్లాలో ఇసుక రవాణా సజావుగా జరిగే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కలక్టర్ లక్ష్మీశ తెలిపారు.

మంగళవారం కలక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జిల్లాలోని ట్రాన్స్ పోర్టు ప్రతినిధులు తదితరులతో వినియోగదారులలకు ఇసుక రవాణా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లాలో రోజుకు లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను తీసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఇసుకను స్టాక్ పాయింట్లతో పాటు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన వినియోగదారులకు సజావుగా జరిగే విధంగా ఇసుక రవాణా చేసే లారీ ఓనర్లు తగిన విధంగా పని చేయాలని జేసి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా శ్యాండ్ అధికారి జాషువా, వారీ , బోట్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )